నాగప్ప అతని కుమారుడిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

అయోధ్య సైకిల్ యాత్రికులకు సన్మానం

మక్తల్‌టౌన్, మార్చి 5 : అయోధ్య రామ మందిరం ప్రారంభమైన తరుణంలో బాలరాముని దర్శించుకునేందుకు సైకిల్‌పై వెళ్లి దర్శించుకున్నటువంటి మక్తల్ పట్టణానికి చెందిన పాలమూరు నాగప్ప, అతని కుమారుడు నరేందర్‌లను మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు గణేశ్‌కుమార్, రవి, కత్రినా నాగరాజ్ ఉన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు

- నారాయణపేట కలెక్టర్ శ్రీహర్ష

మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, మార్చి 5 : లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని, జిల్లాలోని ఏ దవాఖానలో అయినా పరీక్షలు చేసినట్లు రుజువైతే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ శ్రీహర్ష హెచ్చరించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో లింగ నిర్ధారణ నిషేధ చట్టం 1994 జిల్లా స్థాయి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. జిల్లాలోని ప్రైవేటు దవాఖానల్లో జరిగిన సాధారణ కాన్పులు, సిజేరియన్ల వివరాల జాబితాను ఇవ్వాలన్నారు. జిల్లాలో స్కానింగ్ సెంటర్ల వివరాలు, ఎన్ని స్కానింగ్‌లు చేశారో తెలియజేయాలన్నారు. అనంతరం డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి లింగ నిర్ధారణ నిషేధ చట్టం అమలు గురించి వివరించారు. సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో శైలజ, జిల్లా మలేరియా అధికారి అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల మేరకు వెంచర్లు ఏర్పాటు చేయాలి

నారాయణపేట, మార్చి 5 : నిబంధనలకు లోబడి వెంచర్లు ఏర్పాటు చేసుకోవాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అన్నారు. మంగళవారం పట్టణ శివారులోని లేఅవుట్ ప్రాంతాలను ఆయన పరిశీలించారు. లేఅవుట్ మ్యాప్ ద్వారా ఆ ప్రాంతాలను పరిశీలించి నిబంధనలకు లోబడి ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వెంచర్లను తొలగించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలను పండుగలా భావించాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్

సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో రవీందర్

పాలమూరు, మార్చి 5 : విద్యార్థులు పరీక్షల పై భయాన్ని వీడి పండుగలా భావి స్తూ స్వేచ్ఛాయుత వాతావరణంలో రాయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్వీఎం సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు, హెచ్‌ఎంలతో మాట్లాడారు. తల్లిదండ్రులు తమ పిల్లల అభిరుచులను గుర్తించి వారికి లక్ష్యాలను నిర్దేశించాలన్నారు. విద్యార్థులు స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రయత్నిస్తేనే మంచి ఫలితాలు వస్తాయన్నారు. అందులో వారి తల్లిదండ్రులు పాత్ర కీలకమని తెలిపారు. కార్యక్రమంలో సీఎం బాలుయాదవ్, ఏఎంవో శ్రీనివాస్, ఏఎస్సీ శ్రీకాంత్, ఎంఈవోలు మంజులాదేవి, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

పశువులను సంరక్షించుకోవాలి

ఊట్కూర్/నర్వ/మాగనూరు, మార్చి 5 : పశువులను సీజనల్ వ్యాధుల నుంచి సంరక్షించుకోవాలని జిల్లా పశు వైద్యాధికారి శ్రీనివాస్‌కుమార్ అన్నారు. మంగళవారం ఊట్కూర్ మండలం వల్లంపల్లిలో ఏర్పాటు పశు వైద్య శిబిరాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. పశువులు గాలికుంటు వ్యాధికి గురికాకుండా టీకాలు వేయించాలన్నారు. పశువులకు టీకాల పంపిణీ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా మాగనూర్ మండలం పర్యన్ దొడ్డి, కొల్పూర్ గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు వెటర్నరీ అసిస్టెంట్ వినయ్ తెలిపారు. నర్వ మండలం లంకాల, ఎల్లంపల్లి గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు వేసినట్లు పశువైద్యాధికారి డాక్టర్ అశోక్ తెలిపారు. కార్యక్రమంలో వీఏలు శ్రీకాంత్, రాఘవరెడ్డి, జూనియర్ పశువైద్యాధికారి యశోద, వెటర్నరీ అసిస్టెంట్ వినయ్, గోపాలమిత్ర నాగప్ప, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

వైద్య శిబిరం ప్రారంభిస్తున్న హరినారాయణభట్టడ్

నారాయణపేట రూరల్, మార్చి 5 : లయన్స్‌క్లబ్, సాయి దవాఖాన సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని డిస్ట్రిక్ట్ గవర్నర్ హరినారాయణభట్టడ్ ప్రారంభించారు. జనరల్ ఫిజీషియన్ గందెకార్తీక్‌తోపాటు నరాల వైద్య నిపుణుడు శ్రీకాంత్, గుండె వైద్య నిపుణుడు ప్రణయ్ 300 మందికి వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటయ్య, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311802-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివాంచు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న కైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

నేడు ప్రజాదీవెన సభ

ఎంవీఎస్ డిగ్రీ కళాశాల మైదానంలో సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, నేతలు

- హాజరుకానున్న సీఎం రేవంత్‌రెడ్డి
- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 5 : ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలోని మైదానంలో బుధవారం సాయంత్రం 4 గంటలకు ప్రజాదీవెన సభ నిర్వహించనున్నారు. ఈ సభకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరుకానుండగా ఏర్పాట్లను మంగళవారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛందగా సీఎంకు మద్దతు తెలపాలని, జిల్లాలో విద్య, వైద్యానికి మరింత ప్రాధాన్యం ఇస్తామన్నారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం రేవంత్‌రెడ్డి మొదటిసారిగా మహబూబ్‌నగర్‌కు వస్తున్నారని, అవసరమైన సదుపాయాలు, సౌకర్యాలను సీఎం ముందు ఉంచి పనులు వేగంగా పూర్తి చేసుకుందామన్నారు.

సీఎం సభను విజయవంతం చేద్దాం

- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

ప్రజా దీవెన సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 5 : జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించే సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పిలుపునిచ్చారు. పాలమూరు న్యాయ యాత్ర ముగింపు సందర్భంగా మంగళవారం పార్టీ కార్యాలయంలో ప్రజాదీవెన సభ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. సీఎం మొదటిసారి మహబూబ్‌నగర్ జిల్లాకు వస్తున్నారని, పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వినోద్‌కుమార్, బెనహర్, సిరాజ్‌ఖాద్రీ, లక్ష్మణ్‌యాదవ్, ఆవేజ్, సాయిబాబా పాల్గొన్నారు.

మన్నె ప్రకటనపై హర్షం

నవాబ్‌పేట, మార్చి 5 : మహబూబ్‌నగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా మన్నె శ్రీనివాస్‌రెడ్డిని పార్టీ అధినేత కేసీఆర్ ఖరారు చేయడంపై మండల నాయకులు, ప్రజాప్రతినిధులు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని గురుకుంటకు చెందిన శ్రీనివాస్‌రెడ్డికి బీఆర్ఎస్ నుంచి రెండోసారి అవకాశం ఇవ్వడంపై ఆ పార్టీ మండలాధ్యక్షుడు నర్సింహులు, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, ముడా డైరెక్టర్ చెన్నయ్య, మాజీ ఎంపీపీ వీనయ్య, మాజీ జెడ్పీటీసీ ఇందిరాదేవి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

- మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్

మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 5 : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ అన్నారు. కింగ్ షోటోకాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బెల్టుల గ్రేడింగ్ పరీక్షలో విద్యార్థులు బెల్టులు సాధించగా వారిని చైర్మన్ తన నివాసంలో మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 ఏండ్లుగా వేసవిలో ఉచిత కరాటే శిక్షణ ఇస్తున్న కింగ్ షోటోకాన్ ఫౌండర్, సీనియర్ కరాటే మాస్టర్ జహంగీర్‌పాషా ఖాద్రీని అభినందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చెన్నవీరయ్య, కరాటే మాస్టర్ జహంగీర్, రఫీక్ పటేల్ తదితరులు ఉన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

నారాయణపేట, మార్చి 5 : పశ్చిమ బెంగాల్‌లోని సందేశ్‌కాళీ ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ నరేశ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇంతియాజ్, వినయ్ డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టర్ శ్రీహర్షకు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ అధికార పార్టీ నాయకులు షాజహాన్ షేక్, అతడి అనుచరులు అధికారం అడ్డుపెట్టుకొని గిరిజన తెగ ప్రాంతంలోని ప్రజలపై దాడులు, అక్రమ భూకబ్జాలు, మహిళలపై లైంగిక దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి చరణ్‌రెడ్డి, ఎస్ఎఫ్‌డీ కన్వీనర్ వెంకటరమణ, నగర ఉపాధ్యక్షుడు వివేకానంద ఉన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సెంట్రల్ టీం తనిఖీ

మాగనూరు, మార్చి 5 : మాగనూరు మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డబ్ల్యూహెచ్‌వో పల్స్ పోలియో ప్రోగ్రాం మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ వినయ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలంలో కొనసాగుతున్న పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమంపై డాక్టర్ విరోజాను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ నవీన్, డాక్టర్ విరోచ, డాక్టర్ విరోజ పాల్గొన్నారు.

కూలీల సంఖ్య పెంచాలి

నవాబ్‌పేట, మార్చి 5 : ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులు, సిబ్బందిని డీఆర్‌డీఏ పీడీ నర్సింహులు ఆదేశించారు. మండలంలోని కాకర్లపహాడ్, తీగల్‌పల్లిలోని నర్సరీలను ఆయన మంగళవారం పరిశీలించి మండల పరిషత్ కార్యాలయంలో మండల అధికారులు, ఉపాధి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీల్లోని మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి కూలీలకు సమయానికి వేతనాలు చెల్లించాలన్నారు. పనుల వద్ద కూలీలకు టెంట్లు, తాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో భద్రూనాయక్, ఏపీవో జ్యోతి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేయాలి

మాగనూరు, మార్చి 5 : ఉచిత ఎల్ఆర్ఎస్ కోసం బుధవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎల్లారెడ్డి మంగళవారం ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు మక్తల్ పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా ఉంటుందని ప్రతిఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

నేడు సర్వసభ్య సమావేశం

పాలమూరు, మార్చి 5 : మహబూబ్‌నగర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం ఉదయం 10గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీపీ సుధాశ్రీ తెలిపారు. ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

పకడ్బందీగా 'పది' పరీక్షలు

- జిల్లా వ్యాప్తంగా 59 పరీక్ష కేంద్రాలు..
- హాజరుకానున్న 12,865మంది విద్యార్థులు
- మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్

మాట్లాడుతున్న మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్, మార్చి 5 : పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ రవినాయక్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో టెన్త్ పరీక్షలపై పరీక్ష కేంద్రాల పర్యవేక్షకులు, శాఖాధికారులతో సమావేశమై మాట్లాడారు. ఈనెల 18 నుంచి పరీక్షలు ప్రారంభమవుతాయని, అందుకోసం జిల్లా వ్యాప్తంగా 59 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 12,865 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ కమలాకర్, డీఈవో రవీందర్, ఉమ్మడి జిల్లా పరీక్షల విభాగ కార్యదర్శి వెంకట్రాముడు, సీఎంవో బాలుయాదవ్, ఏఎంవో శ్రీనివాస్ తదితరులున్నారు.

వందశాతం వసూలు చేయాలి

మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 5 : ఆస్తి పన్ను, నల్లా చార్జీలు వందశాతం వసూలు చేయాలని అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ అన్నారు. మంగళవారం తన చాంబర్‌లో ఆస్తిపన్ను, నల్లా బిల్లుల వసూలుపై మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రత్యేక బృందాలు పట్టణంలో స్పెషల్ డ్రైవ్ చేయాలని సూచించారు. వార్డులకు కేటాయించిన ప్రత్యేక అధికారులు రోజూ పర్యవేక్షిస్తూ మొండిబకాయిదారులకు నోటీసులివ్వాలన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ పవన్‌కుమార్, ఆర్వో మహ్మద్‌ఖాజా తదితరులు పాల్గొన్నారు.

జీవో కాపీని చూపిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భూకబ్జా నిరూపించాలి

- పాపన్న జయంతిని అధికారికంగా నిర్వహించింది బీఆర్ఎస్సే..
- గ్రంథాలయాల సంస్థ జిల్లా మాజీ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్

మహబూబ్‌నగర్ అర్బన్, మార్చి 5 : మహబూబ్‌నగర్‌లో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ భూకబ్జాలు చేశారంటూ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి ప్రచారం చేస్తున్నారని, దమ్ముంటే ప్రజల ముందు నిరూపించాలని గ్రంథాలయాల సంస్థ జిల్లా మాజీ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, కౌన్సిలర్ రవికిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఎక్కడ సెంట్ భూమి కబ్జాకు గురికాలేదని, అసెంబ్లీ ఎన్నికల్లో ఇలాంటి తప్పుడు ప్రచారాలతోనే ప్రజల దృష్టిని మరల్చారన్నారు. మంగళవారం న్యూటౌన్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వంశీచంద్‌రెడ్డి నిరాధార ఆరోపణలతో తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సర్వాయి పాపన్నను పట్టించుకోలేదనడం వారి విజ్ఞతకే వదిలేస్తామనన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సర్వాయి పాపన్న నిర్మించిన ఖిలాషాపురం కోట పునర్నిర్మాణానికి రూ.1.26కోట్లు, ట్యాంక్‌బండ్‌పై స్థలాన్ని పరిశీలించి విగ్రహ ఏర్పాటుకు రూ.3కోట్ల నిధులు కూడా మంజూరు చేశారని గుర్తు చేశారు. పాపన్న జయంతిని కేసీఆర్ సర్కారు అధికారికంగా నిర్వహించి రెండేళ్ల క్రితమే రూ.10లక్షల నిధులు కూడా మంజూరు చేసిందన్నారు. ఈ ఘనత మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కే దక్కుతుందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం గీత కార్మికులను కనీసం పట్టించుకున్న పాపానపోలేదని విమర్శించారు. కేసీఆర్ సారథ్యంలో గీత కార్మికులు చనిపోతే రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా, నీరా పాలసీతోపాటు హైదరాబాద్‌లో రూ.7.20కోట్లతో నీరా కేఫ్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. గౌడ కులస్తుల ఆస్తులు దొంగిలించారన్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. కల్వకుర్తిలో చెల్లని రూపాయిని ఇక్కడ చెల్లుబాటు చేసేందుకు వంశీచంద్‌రెడ్డి ఆరాట పడుతున్నారని, రాజకీయ లబ్ధికోసం ఆధారంలేని మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కేసీ నర్సింహులు, మాజీ వైస్ చైర్మన్ గణేశ్, కౌన్సిలర్లు అనంతరెడ్డి, నాయకులు నవకాంత్, శ్రీనివాస్‌రెడ్డి, సతీష్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- విద్యార్థులకు అవగాహన కల్పించిన సీఐ ఆదిరెడ్డి

జడ్చర్ల టౌన్, మార్చి 5 : ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి వచ్చాక సైబర్ నేరాలు అధికమైనట్లు జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి అన్నారు. బాదేపల్లి జెడ్పీహైస్కూల్‌లో సైబర్‌నేరాలపై పోలీసుశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ స్మార్ట్‌ఫోన్లలో బ్యాంకు లావాదేవీలు జరిపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థులు స్మార్ట్ ఫోన్లను వినియోగించేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. అనవసర యాప్‌లు, లింక్‌లను క్లిక్ చేయొద్దన్నారు. గుర్తు తెలియని వ్యక్తులకు వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు చెప్పొద్దని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం చంద్రకళ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు ఐక్యంగా పోరాడుదాం

మాట్లాడుతున్న సామాజికవేత్త అమీర్ అలీఖాన్

మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 5 : రాజ్యాంగ పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడుదామని ప్రజాసంఘాలు, సామాజికవేత్తలు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ఫంక్షన్ హాల్‌లో 'రాజ్యాంగాన్ని రక్షించుకుందాం-దేశాన్ని కాపాడుకుందాం' అనే అంశంపై మంగళవారం సబ్బండవర్గాల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సామాజికవేత్తలు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులకు భంగం కలిగిస్తున్నారని, పదిమంది పెట్టుబడిదారులు దేశాన్ని నడిపిస్తున్నారన్నారు. కుల, మతాల మధ్య విద్వేశాలు మత రాజకీయాలు చేస్తున్నారన్నారు. యువత ఆలోచించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశం లో సియాసత్ ఎడిటర్ అమీర్ అలీఖాన్, ప్రొఫెసర్ కాశీం, సత్యనారాయణ, దాసురాం నాయక్, మాస్టర్జీ, రవి, కిరణ్‌నిస్రా, ఖలీల్, హనీఫ్ అహ్మద్, రవినాయక్, అంజన్న, సుధాకర్, రహెమాన్ సాఫీ, అజీజ్, గోపాల్, భూషణ్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్ను తగ్గించాలి

భూత్పూర్, మార్చి 5 : ఇంటి పన్ను అధికంగా విధిస్తున్నారంటూ ఇండ్లు, షాపింగ్ కాంప్లెక్స్ యజమానులు మంగళవారం మున్సిపాలిటీ కార్యాలయంలో మేనేజర్ అశోక్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రామారావు, హరిబాబు, అహ్మద్, శ్రీనివాస్‌గౌడ్, మక్బూల్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం

భూత్పూర్, మార్చి 5 : పట్టణంలోని సిద్ధాయపల్లి(1వ,వార్డు)లో డబుల్‌బెడ్రూం ఇండ్ల వద్ద తాగునీటి సమస్య తలెత్తింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి స్పందించి రూ.5లక్షలు మంజూరు చేయగా కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు నవీన్‌గౌడ్ మంగళవారం బోరు వేయించి కాలనీవాసులకు తాగునీటి సమస్య తీర్చారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, మార్చి 5 : జిల్లాలోని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీఎంను మంగళవారం ప్రకటనలో కోరారు. బుధవారం సొంత జిల్లాకు ముఖ్యమంత్రి హోదాలో మొదటిసారి రావడాన్ని తాము హర్షిస్తున్నామని, జిల్లాలోని కార్మికుల సమస్యల పరిష్కారానికి జిల్లా బిడ్డగా కృషి చేయాలని కోరారు. జీపీ కార్మికులకు ఏడు నెలల జీతాలు అందించాలని, ఆన్‌లైన్ టెండర్లు వేసి ఇసుక సరఫరాకు అనుమతించాలని, కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను అమలుపరచాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమూర్తి, జిల్లా సీనియర్ నాయకులు కోరారు.

శ్రీనివాస్‌గౌడ్‌కు చుక్కెదురు

మహబూబ్‌నగర్, మార్చి 5 : ప్రతి ఒక్కరికి 4ప్లస్ 4 భద్రత కల్పించాలంటూ ఆదేశాలు ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది. ఆ మేరకు భద్రత కల్పించేలా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలన్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తిని నిరాకరించింది. ఈ విషయంపై కౌంటర్ దాఖలు చేయాలని డీజీపీని ఆదేశిస్తూ, తదుపరి విచారణను ఈనెల 19కి వాయిదా వేసింది. తనకు ప్రాణహాని ఉందని, 4ప్లస్ 4 భద్రత కల్పించాలంటూ గత డిసెంబర్‌లో డీజీపీకి వినతిపత్రం సమర్పించినా పట్టించుకోవడంలేదంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై న్యాయమూర్తి సీవీ భాస్కర్ రెడ్డి మంగళవారం వి చారణ చేపట్టారు. వాదనలు విన్న న్యాయమూర్తి ప్రతిఒక్కరికి ఇలా కేటాయించడం సాధ్యం కాదంటూ, శ్రీనివాస్ గౌడ్‌కు గన్ మెన్లు అవసరమో లేదో తెలపాలని డీజీపీని ఆదేశించారు.

క్రీడలతో మానసికోల్లాసం

- నారాయణపేట ఏఎస్పీ నాగేంద్రుడు

విద్యార్థులను అభినందిస్తున్న ఏఎస్పీ నాగేంద్రుడు

మరికల్, మార్చి 5 : క్రీడలతో శారీరక దారుఢ్యంతోపాటు మానసికోల్లాసం పెంపొందుతుందని నారాయణపేట ఏఎస్పీ నాగేంద్రుడు అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి టైక్వాండో పోటీల్లో మండల కేంద్రంలోని పీస్‌ఏంజిల్స్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 12మంది మెడల్స్ సాధించడంతో వారిని ఆయన మంగళవారం అభినందించారు. కరాటేతో ఆత్మరక్షణతోపాటు క్రమశిక్షణ అలవడుతుందన్నారు. కార్యక్రమంలో ఏస్సీ సీఐ రాంలాల్, తాసీల్దార్ రాణాప్రతాప్‌సింగ్, కర స్పాండెంట్ మల్లేశ్, డైరెక్టర్ తిరుపతయ్య, కోచ్ వెంకటేశ్, పీఈటీ సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ ఫస్టియర్‌లో ప్రవేశానికి దరఖాస్తులు

జడ్చర్ల టౌన్, మార్చి 5 : మండలంలోని మాచారం తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర గురుకుల డిగ్రీ కళాశాలలో ఫస్టియర్‌లో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మంజుల మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. గురుకుల సెట్ కామన్ ఎంట్రెన్స్ పరీక్ష నిమిత్తం ఏప్రిల్ 12వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తుదారులకు ఏప్రిల్ 28న ప్రవేశపరీక్ష ఉంటుందని, ఈ అవకాశాన్ని గిరిజన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కంప్యూటర్ శిక్షణతో నిష్ణాతుల